పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 75. అల్ ఖియామహ్ సూరా పరిచయం

ఇది మక్కాలో అవతరించింది. దీనిలో 40 ఆయత్‌లు, రెండు రుకూలు ఉన్నాయి.

పరలోకం రానే రాదని తిరస్కారులు అన్నారు. అలాంటిదీమీ లేదు. పరలోకం తప్పక వస్తుంది అని అల్లాహ్ సెలవిచ్చాడు. అందుకు సాక్ష్యంగా ఒక రుజువును కూడా పేర్కొన్నాడు. అది మానవుని అంతరాత్మ. మనిషి పాపం చేసినప్పుడు, అంతరాత్మ నీవీ పాపం ఎందుకు చేశావు? నీవు ఈ తప్పుడు చేష్ట ఎందుకు చేశావు? అని అతడ్ని నిందిస్తుంది. మనిషిలో అంతరాత్మ ఉండటం ఖియామత్ తప్పక వస్తుందనడానికి నిదర్శనం. మనిషి కోసం ఉన్న అంతరాత్మ మంచీ చెడుల విచక్షణ పాటించినట్లే, సకల సృష్టికీ కూడా ఆత్మ ఉండాలి. దానిని ఖియామత్ (పరలోకం) అంటారు. అక్కడ సకల లోకాల మానవుల లెక్క తీసుకోబడుతుంది. పరలోకాన్ని తిరస్కరిస్తున్నవారు ఏదయినా ఆధారంపైగానీ, ఏదయినా సాక్ష్యం కారణంగా గాని వారు తిరస్కరించడం లేదు.

పరలోక విశ్వాసం, వారి కోర్కెలకు వ్యతిరేకం, పరలోక విశ్వాసం వారి ఇష్టానికి వ్యతిరేకం. పరలోకాన్ని గనక అంగీకరించినట్లయితే వారు తమ కోర్కెలను విడిచి పెట్టవలసి వస్తుంది. పరలోకాన్ని విశ్వసించిన పక్షంలో తమ అలవాట్లు, నడవడికను మార్చుకోవలసి వస్తుంది. అందువలన వారు పరలోకాన్ని తిరస్కరించారు. లెక్క ఇవ్వబడటాన్ని తిరస్కరించారు.

## 75. అల్ ఖియామహ్

**ఆయత్‌లు** : 40 **అవతరణ** : మక్కాలో

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) లేదు. నేను ప్రళయదినంపై ప్రమాణం చేస్తున్నాను. (2) నిలదీసి ప్రశ్నించే ఆత్మపై ప్రమాణం చేస్తున్నాను. (3) మేము అతని ఎముకలను ప్రోగు చేయలేమని మనిషి భావిస్తున్నాడా? (4) ఎందుకు చేయలేము? మేమతని వ్రేళ్ళ కణుపులను కూడ సక్రమంగా చేయగల శక్తి గలవారము.

آياتها 40 — سورة القيامة مكية 75 — ركوعاتها 2

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

لَآ اُقۡسِمُ بِيَوۡمِ الۡقِيٰمَةِ ۙ ﴿1﴾
وَلَاۤ اُقۡسِمُ بِالنَّفۡسِ اللَّوَّامَةِ ؕ ﴿2﴾
اَيَحۡسَبُ الۡاِنۡسَانُ اَلَّنۡ نَّجۡمَعَ عِظَامَهٗ ؕ ﴿3﴾
بَلٰى قٰدِرِيۡنَ عَلٰٓى اَنۡ نُّسَوِّىَ بَنَانَهٗ ﴿4﴾

1 – 4 వాక్యాలు

అల్లాహ్ అత్యంత శక్తిశాలి. ఉపాయశాలి. మరణించిన తరువాత మానవులను తిరిగి బ్రతికించడం ఆయనకు కష్టమేమీ కాదు. కుళ్ళి కృశించిన ఎముకలను తిరిగి ఏ విధంగా బ్రతికిస్తాడు అని తిరస్కారులు ప్రశ్నిస్తున్నారు. దానికి జవాబుగా అల్లాహ్ సెలవిచ్చాడు. పెద్ద పెద్ద ఎముకలను ప్రోగు చేయడం అటుంచి, మేము వ్రేళ్ళ గీతల్ని సయితం సక్రమంగా ప్రోగుచేస్తాము. సున్నితమయిన అతి సన్నని గీతలను నేను సమీకరించగలను. సరిచేయగలను. పెద్ద పెద్ద ఎముకలను ప్రోగు చేయడం ఏమంత పెద్ద పని?

بَلْ يُرِيْدُ الْاِنْسَانُ لِيَفْجُرَ اَمَامَهٗ ﴿5﴾

يَسْـَٔلُ اَيَّانَ يَوْمُ الْقِيٰمَةِ ؕ ﴿6﴾

فَاِذَا بَرِقَ الْبَصَرُ ۙ ﴿7﴾

وَخَسَفَ الْقَمَرُ ۙ ﴿8﴾

وَجُمِعَ الشَّمْسُ وَالْقَمَرُ ۙ ﴿9﴾

يَقُوْلُ الْاِنْسَانُ يَوْمَىِٕذٍ اَيْنَ الْمَفَرُّ ۚ ﴿10﴾

كَلَّا لَا وَزَرَ ؕ ﴿11﴾

اِلٰى رَبِّكَ يَوْمَىِٕذِ ٰالْمُسْتَقَرُّ ؕ ﴿12﴾

يُنَبَّؤُا الْاِنْسَانُ يَوْمَىِٕذٍۢ بِمَا قَدَّمَ وَاَخَّرَ ؕ ﴿13﴾

بَلِ الْاِنْسَانُ عَلٰى نَفْسِهٖ بَصِيْرَةٌ ۙ ﴿14﴾

وَّلَوْ اَلْقٰى مَعَاذِيْرَهٗ ؕ ﴿15﴾

لَا تُحَرِّكْ بِهٖ لِسَانَكَ لِتَعْجَلَ بِهٖ ؕ ﴿16﴾

اِنَّ عَلَيْنَا جَمْعَهٗ وَقُرْاٰنَهٗ ۖ ﴿17﴾

فَاِذَا قَرَاْنٰهُ فَاتَّبِعْ قُرْاٰنَهٗ ۚ ﴿18﴾

ثُمَّ اِنَّ عَلَيْنَا بَيَانَهٗ ؕ ﴿19﴾

(5) మానవుడు తన ఆత్మ ఎదుటే దౌష్ట్యం చేయగోరుతున్నాడు. (6) ప్రళయదినం ఎప్పుడు వస్తుంది? అని అడుగుతున్నాడు. (7) కనుగుడ్లు మిటకరించి పోయినపుడు (8) చంద్రుడు కాంతిహీనం అయిపోయినప్పుడు

(9) సూర్యచంద్రులు కలిపి వేయబడినప్పుడు (10) ఆ రోజు మనిషి అంటాడు, "ఎటు పారిపోవాలి?" (11) నిస్సందేహంగా ఎక్కడా ఆశ్రయం లభించదు. (12) ఆ రోజు ప్రభువు వద్ద మాత్రమే ఆశ్రయం వుంటుంది. (13) ఆ రోజు మనిషికి తాను ముందు పంపుకున్న కర్మల్ని, వెనుక వదలిన కర్మల్ని తెలియచేయబడుతుంది. (14) పైగా మనిషి తనను తాను బాగుగా ఎరిగినవాడు, తాను పుణ్యాత్ముడో, పాపాత్ముడో ( 15) అతడు ఎంతగా నెపములు చూపినప్పటికీ.

(16) ఓ ముహమ్మద్! (స) ఈ వహీని త్వరగా మననం చేసుకోవడానికి నీ నాలుకను కదిలించవద్దు. (17) దీనిని ఒకచోట చేర్చడం, పారాయణం చేయించటం మా బాధ్యత. (18) దీనిని అంటే ఖుర్ఆన్‌ను పఠిస్తున్నపుడు నీవు దాని పఠనాన్ని (ఖిరాఅత్) శ్రద్ధగా వింటూ ఉండు. (19) తర్వాత దాని భావాన్ని, వివరాన్ని బోధపర్చడం కూడా మా బాధ్యతే.

5 – 15 వాక్యాలు

అల్లాహ్ తరఫున మనిషిలో (అంతర్లీనంగా) ఒక కావలివాడు ఉన్నాడు. అంటే అతడి మనస్సాక్షి. అది మనిషి తప్పు చేసినపుడు తప్పక హెచ్చరిస్తుంది. మంచి పనులకు పురికొల్పుతూ ఉంటుంది.

ఇక మనిషి చెడు చేస్తున్నాడు అంటే అల్లాహ్‌నే నియమించబడిన పర్యవేక్షకుని ఎదుట, అల్లాహ్‌చే నియమించబడిన జడ్జి ఎదుట అంటే మనస్సాక్షి ఎదుట తప్పు చేస్తున్నాడు. సూర్యచంద్రులు కాంతిహీనులు అయిపోయినప్పుడు, భూమిలో ప్రచండ భూకంపం సంభవించినప్పుడు ఖియామత్ (తీర్పుదినం) జరుగుతుంది. లెక్కలు తీసుకోబడతాయి. మీరు అపరాధిగా లెక్కించబడతారు. మీ నేరానికి తీర్పుదినాన మీ ఆంతర్యం సాక్ష్యమిస్తుంది. మీరు నరకంలో వెయ్యబడతారు. పారిపోవటానికి మీకు ఎక్కడా చోటు దొరకదు.

(20) ఎంతమాత్రం కాదు, మీరు ప్రపంచాన్ని ప్రేమిస్తున్నారు. (21) పరలోకాన్ని విస్మరిస్తున్నారు. (22) ఆ రోజు కొన్ని వదనాలు కళకళలాడుతూ ఉంటాయి. (23) తమ ప్రభువు వైపే చూస్తూ ఉంటాయి. (24) ఇంకా చాలా ముఖాలు ఆ రోజు విచారంగా ఉంటాయి. (25) తమపై పెద్ద ఆపద వచ్చి పడనున్నదని భావిస్తారు. (26) ఎంతమాత్రం కాదు. ప్రాణం ప్రక్కటెముకల వరకూ వచ్చినప్పుడు (27) ఇప్పుడు మంత్రించి ఊదేవాడు ఎవరు? అని అనబడినప్పుడు

(28) మరణిస్తున్నవాడు ఇక ప్రపంచాన్ని వదలిపెట్టే సమయం వచ్చేసిందని భావిస్తాడు.

(29) చీలమండతో చీలమండ చుట్టివేయ బడినప్పుడు (30) ఆ రోజు నీవు నీ ప్రభువు వైపునకు పోవలసి ఉంది. (31) కాని అతడు ఖుర్ఆన్‌ను ధృవీకరించనూ లేదు. నమాజు చేయనూ లేదు.

(32) పైగా ఖుర్ఆన్‌ను ధిక్కరించాడు. మొహం త్రిప్పుకున్నాడు. (33) తన ఇంటివారి వైపు విర్రవీగుతూ వెళ్ళిపోయాడు. (34) నీ పరిస్థితి విచారకరం, ఇంకా నీ పరిస్థితి విచారకరం.

(35) మరి నీ పరిస్థితి ఎంతో విచారకరం.

كَلَّا بَلْ تُحِبُّوْنَ الْعَاجِلَةَ ۙ﴿20﴾

وَتَذَرُوْنَ الْاٰخِرَةَ ﴿21﴾

وُجُوْهٌ يَّوْمَىِٕذٍ نَّاضِرَةٌ ۙ﴿22﴾

اِلٰى رَبِّهَا نَاظِرَةٌ ﴿23﴾

وَوُجُوْهٌ يَّوْمَىِٕذٍۢ بَاسِرَةٌ ﴿24﴾

تَظُنُّ اَنْ يُّفْعَلَ بِهَا فَاقِرَةٌ ﴿25﴾

كَلَّاۤ اِذَا بَلَغَتِ التَّرَاقِيَ ۙ﴿26﴾

وَقِيْلَ مَنْ ۜ رَاقٍ ۙ﴿27﴾

وَّظَنَّ اَنَّهُ الْفِرَاقُ ۙ﴿28﴾

وَالْتَفَّتِ السَّاقُ بِالسَّاقِ ۙ﴿29﴾

اِلٰى رَبِّكَ يَوْمَىِٕذِ الْمَسَاقُ ؕ﴿30﴾ ع 2 8 17

فَلَا صَدَّقَ وَلَا صَلّٰى ۙ﴿31﴾

وَلٰكِنْ كَذَّبَ وَتَوَلّٰى ۙ﴿32﴾

ثُمَّ ذَهَبَ اِلٰۤى اَهْلِهٖ يَتَمَطّٰى ؕ﴿33﴾

اَوْلٰى فَاَوْلٰى ۙ﴿34﴾

ثُمَّ اَوْلٰى لَكَ فَاَوْلٰى ؕ﴿35﴾

16 – 25 వాక్యాలు

ఈనాడు ప్రజలు ధర్మం వైపు మొగ్గు చూపరు. సత్కార్యాలు చేసే ఆసక్తి లేదు. సత్యాన్ని స్వీకరించే అభిలాష లేదు. అందుకు అసలు కారణం, వీరు పరలోకాన్ని అస్సలు కోరరు. వీరు ప్రపంచాన్ని మోహిస్తారు. కాబట్టి ప్రాపంచికమైన పనులన్నింటిలో అయితే ఆసక్తి ఉంది. కాని పరలోకం పట్ల శ్రద్ధ లేదు. అందుచేత పరలోకంలో పనికొచ్చే ఏ పనీ చేయడానికి ఇష్టపడరు. పరలోకం విశ్వాసానికి సంబంధించిన విషయం. పరలోకం లేదు అంటే విశ్వాసమూ లేదు. పరలోకాన్ని ప్రేమించని వాడు, పరలోకం పట్ల మొగ్గుచూపని వాడు విశ్వాస రాహిత్యుడు, దారి తప్పినవాడు. వాడు నరకానికి అప్పగించబడతాడు.

26 – 35 వాక్యాలు

మరణ కాలం సమీపించినప్పుడు, పరలోకాన్ని తిరస్కరించేవాడు మరింత ఆందోళనకు గురిఅవుతాడు. ఒకటి, వారు అధికంగా ప్రేమించే ఈ ప్రపంచం, ప్రాపంచిక వనరులను శాశ్వతంగా వదులుకోవడం, రెండోది, వారు తిరస్కరిస్తూ వచ్చిన పరలోకం, ఇప్పుడు వారు అక్కడికే వెళ్ళవలసి ఉంది. అక్కడ నరకం, బాధాకరమయిన శిక్షతో

| | |
|---|---|
| (36) తనను ఊరకే వదలివేయడం జరుగుతుందని మనిషి భావిస్తున్నాడా? (37) అతడు విడువబడిన ఒక వీర్యపు బిందువు కాదా? (38) తరువాత అతడు నెత్తుటి గడ్డగా మారాడు. తిరిగి అతడ్ని దైవం తయారు చేశాడు. అతడి అవయవాల్ని తీర్చిదిద్దాడు. | أَيَحْسَبُ الْإِنْسَانُ أَنْ يُّتْرَكَ سُدًى ﴿36﴾ |
| | أَلَمْ يَكُ نُطْفَةً مِّنْ مَّنِيٍّ يُّمْنٰى ﴿37﴾ |
| | ثُمَّ كَانَ عَلَقَةً فَخَلَقَ فَسَوّٰى ﴿38﴾ |
| (39) ఇంకా అతడ్ని రెండు రకాలుగా చేశాడు. ఒకటి పురుషుడు, రెండు స్త్రీ (40) అంటే అల్లాహ్ మరణించిన వారిని తిరిగి బ్రతికించే శక్తిగలవాడు కాదా? | فَجَعَلَ مِنْهُ الزَّوْجَيْنِ الذَّكَرَ وَالْأُنْثٰى ﴿39﴾ |
| | أَلَيْسَ ذٰلِكَ بِقٰدِرٍ عَلٰى أَنْ يُّحْيِۦَ الْمَوْتٰى ﴿40﴾ ع 2 10 18 |

పాటు వారికోసం ఎదురుచూస్తోంది. అప్పుడు వారికి ఖుర్ఆన్ గుర్తుకు వస్తుంది. జీవితాంతం ఖుర్ఆన్ను విస్మరించిన విషయం గుర్తుకు వస్తుంది. ఇప్పుడు వారికి ప్రవక్త గుర్తుకు వస్తారు. తాము ఆయనను అనుసరించలేదన్న సంగతి గుర్తుకు వస్తుంది. ఇప్పుడు నమాజ్ గుర్తుకు వస్తుంది. అనేక వంకలు చూపి నమాజ్ను విస్మరించిన విషయం గుర్తుకు వస్తుంది.

36 - 40 వాక్యాలు

అల్లాహ్ సృష్టించిన అనేక ప్రాణులలో మనిషి అన్నింటికన్నా ఉన్నతుడు, యోగ్యుడు అయిన ప్రాణి. ఇటువంటి శ్రేష్ఠమయిన ప్రాణికోటి వ్యర్థంగా పుట్టించబడిందా? అతడి పుట్టుకలో ఒక లక్ష్యం లేదా? అతడికి ఏమీ పని లేదా? అతడికి ఎటువంటి బాధ్యత లేదా? ప్రపంచంలోని ప్రతి వస్తువూ ఒక లక్ష్యంతో ఉంది. వెలుగు కోసం సూర్యుడు, పంటలు పండటానికి వర్షం, విశ్రాంతి కోసం రాత్రి, పని చేయడం కోసం పగలు ఉన్నట్లే మనిషి దైవాన్ని ఆరాధించడం కోసం పుట్టించబడ్డాడు. కాని అతడు ఆరాధన చేయడు. కనుక అతడు అపరాధి. కృతఘ్నుడు, నమ్మక ద్రోహి. మరణించిన తర్వాత అల్లాహ్ అతడ్ని బ్రతికిస్తాడు. తర్వాత నరకంలో పడవేస్తాడు. కాబట్టి మనం ప్రపంచంలో విలాసాలలో గడవడానికి, రాత్రింబగళ్ళు పుట్టించబడలేదు. మనం అల్లాహ్ను ఆరాధించడానికే పుట్టించబడ్డాం. అల్లాహ్ ఆదేశం ప్రకారం జీవితం గడపడమే ఆరాధన అంటే.